




కిటికీలోంచి బయటికి చూస్తున్న నందా దేవి, అలికిడికి వెనుదిరిగింది.

"హలో శ్రీధర్ రండి " ఆమె పెదాలు ఫార్మల్‌గా నవ్వుతున్నాయ్.

అది తెల్సిన శ్రీధర్ మాత్రం, ఎప్పటిలా, గమనించని వాడిలా గుమ్మంలోంచి లోపలికొస్తూ_ "నేను యెప్పుడొచ్చినా మీ రా కిటికీ దగ్గరే వుంటారు. మిమ్మల్నంత ఆకర్షించే దేమిటో.. ." అన్నాడు.

"నన్ను అన్నీ ఆకర్షిస్తాయి, శ్రీధర్. ఒక్కటి తప్ప "

ఆ ఒక్కటి ఏమిటో తెల్సిన శ్రీధర్ ఆ ప్రస్థావన బహిర్గతం కావడం ఇష్టం లేక "మీరు కట్టుకున్న చీర చాలా బాగుంది" ఛటుక్కున నోటికొచ్చింది అనేశాడు.

నందా కూడా మాట మారుస్తూ—

"అన్నట్లు మర్చిపోయాను. మీరు వేస్తున్న చిత్రం పూర్తయిందా?"

"ఫినిషింగ్ టచెస్ వున్నాయింకా. మీరు మోడల్‌గా సహకరించిన 'శకుంతల నిరీక్షణ' చిత్రాన్ని మొన్న ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌లో జనం తెగ మెచ్చుకున్నారు. హావభావాల ప్రదర్శన చాలా సహజంగా చిత్రీకరణ జరిగిందని, శకుంతల కేసి చూస్తుంటే యెదుట మనిషి నిలబడినట్టే వుందనీ "

"చూశారా? మీ రెంతో జీవంతో చిత్రీకరణ చేస్తారని నేనంటే యెంతో తేలిగ్గా తీసేస్తారు..." ఆమె ఎంతో ఉత్సాహంతో చెప్తుంటే శ్రీధర్ అడ్డుకున్నాడు.

"కుంచె పట్టుకున్న యెవరికి మీరు మోడల్‌గా కూర్చున్నా వేస్తారు నందా. ముఖ్య విషయం ఏమిటంటే అది నచ్చిన ఒక లక్షాధికారి ఆ చిత్రాన్ని అయిదువేలకి కొంటానన్నాడు తెల్సా?"

"మైగాడ్!?"

"నిజం నందా ... మరి దేనికోసము కాదు ఆ పెయింటింగ్‌లో శకుంతల అందం కోసం "ఆమె కళ్ళల్లోకి చూడబోయాడు కాని కనురెప్పలు తెరలు కప్పినట్లుగా వాలిపొయ్యాయి.

రెండు క్షణాల మౌనం తర్వాత కళ్లెత్తింది. అందమైన కళ్ళల్లో పల్చని నీటి తెర పర్చుకుంది.

"ఈ నా అందం అందరికీ సమ్మోహనాస్త్రం కాని, మహేష్‌గారికి మాత్రం అతి సాధారణం అందుకే ఆయన్ని కనీసం అందరి భార్యల్లాగ కూడా ఆకట్టుకోలేక పోతున్నాను."

"మీ రెప్పుడూ ఇలాగే ఆలోచిస్తుంటే మనస్సు మరీ మొద్దుబారిపోతుంది. ఆలోచనల్ని డైవర్ట్ చెయ్యడానికి ప్రయత్నించండి. మహేష్ మొదట్నుంచి కెరీర్ లైఫ్‌ని ఆశించిన మనిషి. అతని ఆలోచనలు యెప్పుడూ లా, కేసుల మీద తప్ప మిగతా వేటి మీద కేంద్రీకరించడు. ఏ రోజు యెలాంటిదో యెవరం చెప్పగలం నందా? ఈ రోజు కాకపోతే, రేపు ఆ పిచ్చి కొద్దిగా వదిలితే మీ జీవితం నందనవనం అవుతుంది ."

"కాని ఆ ఆశ రోజు గడుస్తుంటె ఆవిరై పోతోంది. నౌకర్లు, ఐశ్వర్యం వున్న ఈ యింట్లో నేనో బొమ్మనై పోయాను. నే నెవరికీ అవసరం లేకుండా వున్నాను, శ్రీధర్. ఎంత బాధగా వుందో మీకేం తెల్సు? " ఆ మాటల్లో బాధ, రోషం సమపాళ్ళల్లో రంగరించివున్నాయి.

ఆమె మాటల్ని వింటూ కూడా సమాధానం చెప్పలేక, పుస్తకం తిరగేస్తూ మౌనంగా వుండిపోయాడు శ్రీధర్.

"కట్టుకున్నవాడికి ఉపయోగపడకపోయినా కనీసం మీలాంటి కళాకారులకి ఉపయోగపడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా, గర్వంగా కూడా వున్నది శ్రీధర్."

దీనికి అతన్నుండి సమాధానం లేదు.

"మాట్లాడరేం శ్రీధర్."

"ఏం మాట్లాడను. మీ ప్రతి మాటల్లో ఆవేదన తప్ప మరోటి కన్పించడం లేదు' మీ వయస్సులో వున్న దంపతులు ఎంతో సంతోషంగా. సరదాగా కాలం గడుపు

తున్నారు .."

ఈ మాటలకి నవ్వింది నందా. "మీకింకా పెళ్ళి కాలేదు."

"ఆ విషయం మీద నాకు ధ్యాస లేదు. అయినా పెళ్ళి జరిగిందనుకోండి ఆవిడా మీలాగే అసంతృప్తితో కాలంగడుపుతే."

"అలా జరగదు శ్రీధర్. స్నేహితుడి భార్య బాధని అర్థం చేసుకోగల్గిన మీరు కట్టుకున్న భార్యని బాధపడేలా చేస్తారని యెలా అనుకుంటాను!" దాదాపు వాదిస్తున్నట్లుగా అంటుంటే నవ్వాడు.

"మీ నమ్మకాన్ని నే నెందుకు కాదనాలి? అన్నట్లు ఒక విషయం మీ కభ్యంతరం లేకపోతే "

"చెప్పండి " ఎంతో నిర్మలంగా అడిగింది.

"మీ కభ్యంతరం లేకపోతే 'స్వప్న'లో మంచి పిక్చర్ ఆడ్తోంది వస్తారా?"

ఎన్నడూ అలా ఆహ్వానించని శ్రీధర్ వైపు తెల్లబోతూ చూసింది నందా దేవి. వెంటనే ఏం సమాధానం చెప్పాలో స్ఫురించలేదు. ఆమె తటపటాయింపు చూసి—

"మీ కిష్టం లేకపోతే మొహమాట పడకండి "

"అదేం లేదు వెళ్దాం పదండి " అతనెక్కడ ఫీలౌతాడోనని చటుక్కున అనేసింది నందా.

శ్రీధర్‌తో పిక్చర్ కెళ్ళానని చెప్పమని చెప్పింది బాయ్‌తో.

పిక్చర్ చాలా బాగుంది. తిరిగి వస్తుండగా "పిక్చర్ చాలా బాగుంది శ్రీధర్. మీరే తీసుకెళ్ళకపోతే, మిస్ అయేదాన్ని" అంది నందా.

"చూశారా? పిక్చర్ చూడగలిగే అవకాశం వున్నా, వెళ్ళలేకపోయారు. ఇంత ఆనందాన్ని అనుభవించే యోగ్యత వుండీ జారవిడ్చుకోడం మూర్ఖత్వం కాదూ?"

"కాదు శ్రీధర్. దురదృష్టం."

"ఫిలాసఫీ దృష్టి అది. మీ రిప్పుడు నాతో రావడాన్ని ఆ దురదృష్టం ఎందుకు ఆపలేకపోయింది? ఆ దురదృష్టాన్ని మీ పిరికితనం వల్ల కొని తెచ్చుకుంటున్నారు. ఔనా?"

ఈసారి నందా మాట్లాడలేదు. మళ్ళీ శ్రీధర్ రెట్టించలేదు.

మరో కొద్ది నిముషాల్లో కారు మహేష్ ఇంటి పోర్టికోలో ఆగింది.

ఎవర్తోనో మాట్లాడ్తున్న మహేష్ జంటగా వస్తున్న భార్యని, స్నేహితుడ్ని చూశాడు. ఆ వచ్చిన వాళ్ళు మరో అరగంటకి కాని వెళ్ళలేదు. ఆ తర్వాత లోపలికి వెళ్తున్న మహేష్‌కి భార్య నవ్వు తెరలు తెరలుగా విన్పించింది. డిమ్‌గా వెల్గుతున్న లైట్లలో ఆ నవ్వు యెంతో మధురంగా విన్పించింది అతనికి.


డ్రాయింగ్ రూమ్ కర్టెన్‌లు తీసుకొని లోపలికి వెళ్ళాడు. శ్రీధరేదో చెప్తుంటే నవ్వుతోంది.ఆ దృశ్యం ఎందుకో మహేష్ గుండెల్లో ముద్రపడింది.

మహేష్‌ని చూసిన శ్రీధర్— "హల్లో ఫ్రెండ్ వెల్‌కమ్ ." అన్నాడు నవ్వుతూ.

"ఎలా వుంది పిక్చర్?"

"ఓహ్ చాలా బాగుంది మహేష్. అయినా నీ కిలాటి సరదాలు గిట్టవుగా.

ఈసారి కూడా స్టెతస్కోప్ తేవడం మర్చిపోయానోయ్ మరి—




నువ్వు నీ డెడ్ ఫైల్స్ "

మధ్యలో నవ్వేశాడు మహేష్, "ఆర్టిస్టువి. నీ కన్నీ 'లైవ్‌లీ'గా కన్పించాలి. నీ కేదో దృష్టి లోపం వున్నట్టుంది డాక్టర్ని కన్సల్ట్ చెయ్యి."

"చెయ్యాల్సింది నువ్వు. నాకుంది దృష్టిలోపం మాత్రం. నీకు అసలైన బుద్ధిలోపం." గొంతు నెమ్మదిగా వున్నా మాటల్లో పదును ఎక్కువగా వుంది.

"అలా అనుకోవడం నీతెలివితక్కువ. ఈ వూళ్ళో ఏ లాయరునయినా అడుగు 'వాటె బ్రిలియెంట్ చాప్' అని అంటారు.

"జీవితం అనేది మగవాడికి రెండు భాగాలు. రెండు భాగాలకి న్యాయం చేకూర్చినవాడే నిజమైన మగవాడు. నువ్వు ఒక భాగానికే అంకితం అయిపోయి రెండో భాగం వున్నదనే మర్చిపోయి, అన్యాయం చేస్తున్నావు "

మహేష్ కనుబొమ్మలు స్వల్పంగా ముడుచుకుని విడిపోయాయి.

క్షణం నందా వైపు కళ్ళు తిప్పి మరో వైపుకి తల తిప్పేసుకున్నాడు.

మరి కాసేపుండి శ్రీధర్ వెళ్ళిపోయాడు.

భార్యాభర్తలిద్దరు మౌనంగా విడిపోయారు, యథాప్రకారంగా.

## 2

స్నేహితుడి మాటలే చెవుల్లో గింగురుమన్నాయి. మహేష్‌కి మరో రోజు గడిచే వరకు. ఎందుకలా అన్నాడు అని చాలా ఆలోచించాడు.

శ్రీధర్, వైజయంతి కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మీ రీ మధ్య సాయంత్రం పూట ఇంట్లో వుండడం లేదు. నాకు చాలా బోరుకొట్తోంది ."

"ఆరు గంటల కల్లా మా అన్నయ్య

వచ్చేస్తారు కదా? ఎటొచ్చి ఓ గంటసేపే మీకా బోరు. తర్వాత నే నవసరం లేదుగా మీకు?" అల్లరిగా వదినవైపు చూశాడు శ్రీధర్.

బిడియంగా కనురెప్పలు వాల్చేసుకుని, "మీ కెప్పుడు నన్ను వుడికించడమే పని. మీ పద్ధతి నాకేం నచ్చలేదు. అఫ్‌కోర్స్, మీ అన్నయ్య కూడా?"

"ఏ విషయంలో?" కనుబొమ్మలు స్వల్పంగా ముడిపడ్డాయి.

"మీ రలా ప్రతి రోజు నందాదేవిని కలిసి ఆవిడతో చాలాసేపు గడపడం...." తల పైకెత్తి మరిది కళ్ళల్లోకి చూడడానికి ప్రయత్నించింది.

సీరియస్‌గా వదిన కళ్ళల్లోకి చూశాడు శ్రీధర్.

"అంటే....?"

"అర్థం చేసుకోలేని పసిపాప కాదు మీరు." నవ్వింది వైజయంతి.

రెండు క్షణాలు మాట్లాడలేదు శ్రీధర్.

"మీ కావిడ బాధ అర్థం చేసుకునే అవకాశంలేదు వదినా!" మెల్లగా అన్నాడు.

"విడమర్చగలరా?" సౌమ్యంగా అంది.

"ఆఫీస్ నుంచి వచ్చిన తర్వాత, యింట్లో వున్నంత సేపు అన్నయ్య మిమ్మల్ని క్షణం వదిలి వుండరు. కాని మహేష్‌కి క్షణం నందాతో గడపాలంటే గిట్టదు. ఆవి డెంత బోర్ ఫీలవడమే గాక మానసికంగా యెంత బాధపడ్తారో ఒక్కసారి ఆలోచించండి. ఒక సాటి ఆడ పిల్లగా ఆలోచించండి...."

"కాని ఆవిడ బోర్ మీరు తగ్గించలేరు. ఆవిడ బాధని అంతకన్నా తీర్చలేరు. అలాంటప్పుడు మీరు అనవసరంగా ఆవిడ కేదో మేలు చేస్తున్నాననుకోవడం అవివేకం. మీ సానుభూతి హర్షించతగ్గదే కాని దానివలన యెలాంటి ప్రయోజనం లేదు."

"అందుకని ఆవిడ్నలా వదిలెయ్యమంటారా?"

అతని మాట పూర్తి అయిందో లేదో పాప యేడుస్తూ వచ్చింది వైజయంతి దగ్గరకి.

"అబ్బబ్బఎప్పుడు దెబ్బలాడుకోవడమే అన్నయ్యని కొట్టి యేడుస్తున్నావా? లేక పోతే వాడు నిన్ను కొట్టాడా!"

తల అడ్డంగా తిప్పుతూ "నా బంతి అన్నయ్య తీసుకున్నాడు. ఇచ్చెయ్‌మని చెప్పు." పాప మాటలు పూర్తికాలేదు. బాబు హుషారుగా రంగురంగుల బంతిని నేలకేసి కొడ్తూ ఆడుకుంటూ వచ్చాడు గదిలోకి.

"బాబు, చెల్లాయ్ బంతి చెల్లాయ్ కిచ్చెయ్." తల్లి మాటలకి తల అడ్డంగా తిప్పుతూ, ఆడ్తూనే "నే నివ్వను....నా క్కావాలి" ఖచ్చితంగా చెప్పేస్తూ గది లోంచి బయటికి పరిగెత్తాడు.

పాప ఏడ్పు లంకించుకుంది బంతి కావాలంటూ.

"చూస్తున్నారా శ్రీధర్ వీళ్ళ అల్లరి. పాప బంతి మూల పడేసినంతసేపు బాబు దాని వంక కూడా చూడలేదు. అది ఆడుకుంటుంటే కావల్సి వచ్చింది. ఎవరూ చేరతియ్యనప్పుడు వస్తువులో యెంత ప్రత్యేకత వున్నా అది మూలపడి వుండాల్సిందే. అది ఇంకొకరి చేతిలో కెళ్తే

అప్పుడు కాని దాని విలువ పెరగదు. గుర్తింపబడదు. బాబుని, పాపని చూశావుగా....?"

వైజయంతి మాటలైతే పూర్తయ్యాయ్ కాని శ్రీధర్‌లో ఆలోచనలు మొదలయ్యాయ్.

ఆ రోజు సాయంత్రం నందా దగ్గరకి వెళ్ళినప్పుడు——

పది నిమిషాలు కూర్చున్న తర్వాత. "ఇంట్లో బోర్‌గా లేదా నందాదేవి? అలా పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్దామా?" అని అడిగిన శ్రీధర్ వైపు తెల్లబోతూ చూసింది.

ఇదేమిటి? ఈ మధ్య ఈయన ఇలా అడుగుతున్నారేమిటి?

"మీ కేమి అభ్యంతరం లేకపోతేనే ఒప్పుకోండి" శ్రీధర్ అన్నాడు.

ఏమనుకుందో ఏమోకాని ఒప్పుకుంది.

మరి కొద్ది నిమిషాల్లో ఇద్దరూ బయలు దేర్తుండగా మహేష్ కారు కారిడార్‌లో ఆగింది.

ఏదో మాట్లాడుకుంటూ జంటగా మెట్లు దిగుతున్న స్నేహితున్ని, భార్యని చూశాడు మహేష్.

అతను అంత త్వరలోనే అపోహ పడే కుసంస్కారి కాదు. ఎన్నేళ్ళనుంచో స్నేహితుడుగా వుంటున్న శ్రీధర్‌ని అను

---

'భారత నారీ ఇదేమిటీపని?' అని ప్రశ్నించకండి. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో నన్న వివరం హేరంబ చిత్రమందిర్ వారి 'మాంగల్యానికి మరో ముడి' చిత్రం (దర్శకుడు కె. విశ్వనాథ్) చూసి తెలుసుకోండి. (అన్నట్టు యీ సందర్భంలో పాఠకులకో వార్త. ఇకముందు వచ్చే చిత్రాలలో మధుపానీయం సేవించే పాత్రలు కనపడవు. కనీసం చేతిలో మధుపాత్రను పుచ్చుకొన్న 'పాత్ర'కూడా కనపడగూడదని కొత్త సెన్సార్ నిబంధనలు చెబుతున్నాయి.)



మానించే మనిషి కాదు.

కాని వాళ్ళిద్దరలా కన్పించేసరికి అన హజం అన్పించింది.

అయినా మామూలుగానే స్నేహితుడ్ని చూసి విష్ చేశాడు.

"హలో ఫ్రెండ్- నీ అనుమతి లేకుం డానే నందాదేవిగార్ని గార్డెన్స్‌కి తీసుకెళ్తు న్నాను" నవ్వుతూ అన్నాడు శ్రీధర్

"బై ఆల్ మీన్స్" పైకి చాలా సహ జంగా అన్నా లోలోపల రకరకాలుగా ఆలోచించ సాగాడు. ఓ పది నిమిషాలు ఆలోచించి చిరాకేసింది మహేష్‌కి.

బట్లర్ ఇచ్చిన కాఫీ తాగి కాసేపు రిలాక్స్ అయాడు.

పుస్తకం తీసినా, ఫైల్స్‌లోకి చూసినా అతని కళ్ళకి జంటగా మెట్లు దిగుతున్న స్నేహితుడు, భార్యే కళ్ళకి కన్పించ సాగారు

'ఛ ఛ ఇదేమిటిం తన కేమయిం దివాళం' విసురుగా ఫైల్స్ తోసేసి సిగ రెట్ వెలిగించి పక్కమీద పడుకున్నాడు.

పెళ్ళయిన తర్వాత ఈ రోజు వరకు కూడా అతనెంత మాట్లాడకపోయినా ఖాళీగా వుంటే నందా కూడా అక్కడే కూర్చునేది

ఈ రోజు భిన్నంగా జరిగేసరికి చాలా లోటుగా, వెల్తిగా అన్పించింది.

అయినా ఎప్పుడూ లేని గార్డెన్స్ ఎందుకు కావల్సివచ్చాయిం విసుక్కు న్నాడు.

మరో అరగంట గడిచిన తర్వాత కారు శబ్దం అయింది.

మంచంమీదనుండి లేచి డ్రాయింగ్ రూమ్‌లో కెళ్ళాడు మహేష్.

"హలో మహి ... యాయిం" లోపలికొస్తూ ... గాడు శ్రీధర్.

"నీకు వెల్‌కమ్ ఇద్దామని ..."

"మైగాడ్' ఉన్నట్టుండి నా ... ఇంత ప్రేమ ఎలా కల్గిందబ్బా" ... ర్యం నటించాడు.


ముగ్గురు కూర్చున్నారు ... మీద నాకు నిజంగా జెలసీగా వుంది మహీ'"

"ఎందుకుం" ఇంకో సిగరెట్ కేస్ లోంచి తను తీసుకుని శ్రీధర్‌కి ఆఫర్ చేస్తూ అడిగాడు మహేష్.

"ఎందుకేమిటిం నిజంగా నీకు కళ్ళు, బుర్ర కూడా సరైన మార్గంలో వర్కు చెయ్యడంలేదు లేకపోతే ఎందుకని అడ గవు నందాదేవినలా నాతో వదిలేసి నువ్వీ అందమైన సాయంత్రాన్ని లోన్లీగా గడపవు. అందమైన నందాదేవిగారు ఆ శారీలో ఇంకా అందంగా వున్నారు చూసిన ప్రతివారు ఆవిడ మీదనుంచి దృష్టిమళ్ళించుకోలేకపోయారు. బొమ్మలా వున్న ఆవిణ్ణి చూస్తుంటే నీమీద జాలి, జెలసీ కూడా వేసింది. ఫ్రెండ్, నిజం చెప్పాలంటే "

తెల్లబోతూ చూశాడు మహేష్ స్నేహి తుడి వైపు

దాదాపు రెండేళ్ళనుంచి నందాని తెల్సిన శ్రీధర్ ఎప్పుడూ అలా అనలేదు. పెళ్ళిలో కూడా ఎంతోమంది అంత అంద మైన అమ్మాయిని గెల్చుకున్నావ్ అని అభినందించారు. కాని తనకి క్లోజ్ ఫ్రెండయి కూడా మాటవరసకైనా నందా చాలా అందంగా ఉందని కూడా అన




లేదే. అతని సంస్కారానికి తనెంత ముచ్చటపడ్డాడు? మరిప్పుడిలా ఇంత డెలిబరేట్‌గా ఎందుకంటున్నాడు?

"మీవల్ల ఈ సాయంత్రం చాలా సరదాగా గడిచింది శ్రీధర్?" కృతజ్ఞతా పూర్వకంగా అతనివైపు చూస్తూ అంది నందా.

ఉలిక్కిపడ్తూ భార్యవైపు చూశాడు మహేష్.

పెళ్ళయిన రెండేళ్ళకి మొదటిసారిగా భార్య అందం దృష్టిలోకి వచ్చింది. బొమ్మకి ప్రాణం వచ్చినట్లుంది అనుకున్నాడు

శ్రీధర్ పట్ల కృతజ్ఞతతో మెరిసిపోతున్నాయి కాటుక కళ్ళు.

"నేను ఇంకా థ్యాంక్స్ చెప్పుకోవాలి. ఎందుకంటే మీ మూలాన ఈ రోజు గార్డెన్స్‌లో నా విలువ చాలా పెరిగింది. ఓ.కె. సీ యు గుడ్ నైట్ "అంటూ లేచాడు.

స్నేహితుణ్ణి కారువరకు దిగబెట్టి లోపలికొచ్చాడు మహేష్. నందా లేదు డ్రాయింగ్ రూమ్‌లో.

## 3

వారం రోజులు గడిచిపోయాయి. వారంలో రెండుమూడుసార్లు శ్రీధర్, నందాదేవి కల్సి బయటికెళ్ళి, అదీ మహేష్ వున్నప్పుడు. ఓ గంటసేపు తర్వాత వచ్చారు.

ఆ రోజు సాయంత్రం మహేష్ కారు కారిడార్‌లో ఆగినప్పుడు కార్లోంచి దిగుతున్న అతనికి గార్డెన్ చైర్స్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కన్పించారు.

"హలో గుడ్ ఈవ్నింగ్ " శ్రీధర్

విష్ చేశాడు.

"ఈవ్నింగ్ " ముక్తసరిగా అన్నాడు. శ్రీధర్ కుర్చీ ఆఫర్ చేస్తున్నా కూర్చోకుండా లోపలికి వెళ్ళిపోయాడు. లేవబోయిన నందాను "వస్తాడు కదా? కూర్చోండి" అంటూ ఆపేశాడు శ్రీధర్ అరగంట గడిచినా మహేష్ బయటకి రాలేదు.

నందాతో కబుర్లు చెప్పడం అలవాటు లేకపోయినా ప్రతి సాయంత్రం తనొచ్చే సరికి శ్రీధర్‌తో వుండడం ఏమాత్రం నచ్చలేదు ఎంతో లోన్లీగా ఫీలయ్యాడు మహేష్.

నందామీద కోపం వచ్చింది. స్నేహి తుడిమీద అదో విధమైన ఉదాసీనత ఏర్పడింది

అరగంట గడిచినా రాకపోవడంతో ఇప్పుడే వస్తానంటూ లోపలికి వెళ్ళింది.

నందా మంచంమీద పడుకుని కన్పించాడు భర్త.

టీ తీసుకున్న చిహ్నాలేం కన్పించక పోవడంతో "టీ తీసుకోలేదా?" మంచం దగ్గిరగా నిలబడి అడిగింది.

కళ్ళు తెరిచి ఆమె మొహంలోకి చూస్తూ — "నీకీమధ్య ఎంగేజ్‌మెంట్స్ ఎక్కువయ్యాయి. ఇంటికి రాగానే కొత్త టీ మొహాన పొయ్యడం తెలియదా?"

ఆ మాటల్లో ఎన్నడూ నందా ఎదుర్కోని తీవ్రత నిండుగా వుండడంతో ఉలిక్కిపడ్తూ చూసింది

ఏం చెప్పాలో అర్థంకాక క్షణం అక్కడే నిలబడి వెనుతిరిగింది—వంటింటి వైపు వెళ్తున్న నందా కాళ్ళకి బంధాలు పడ్డాయి

"ఈ మధ్యెన శ్రీధర్‌బాబుగారు రోజు వస్తుందారు శంకరయ్యా ఎందుకట్టా?"


# శ్రీ బాలాజీ వైద్యశాల



## డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్ 551, తెనాలి (ఏ. పి.)

బ్రాంచి 9–డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు–17.

## దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాతుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్యస్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నస్థలు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టుద్వారా కూడా వైద్యం చేయబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం దగ్గులకు ఉచిత వైద్యం–రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.




"ఆసి పిచ్చిమొగమా' పెద్దోళ్ళింటి సువ్వట్లన్నీ ఇంతే, ఇంటో ఆలుమొగ లిద్దరు ఎడమొగం పెడమొగం సూడ్డానికి ఇద్దరు వాగున్నా అదేందో శ్రీధర్ బాబుగోరు, అమ్మగోరు సినేమాలు కూడా సూస్తున్నారు. పైకి ఏమిటి  ”

నందా కాళ్ళకింద భూమి కదిలి తసు పడిపోతుందేమోనన్పించింది  ఇంక అక్కడ నిలబడలేక గిరుక్కున వెను తిరిగి వచ్చేస్తుంటే లోపలికొస్తూ శ్రీధర్ కన్పించాడు.

"మహి ఏం చేస్తున్నాను?" అడిగాడు.

"బె బెడ్ రూంలో వున్నారు." ఎలాగో గొంతు పెగుల్చుకుని సమాధానం ఇచ్చింది.

అసలే చిరాగ్గా వున్న మహేష్‌కి ఇంటికి రాగానే టీ తాగకపోవడంతో మరింత చిరాకేసింది.

"శ్రీధర్ పిలుస్తున్నారు  " అన్న నందా మాటలకి తల తిప్పి చూశాడు.

నందా కళ్ళల్లో పల్చని నీటితెర పరుచుకుంది. ఎందుకో అర్థంకాలేదు మహేష్‌కి. మరింత విసుగేసింది.

"ఎందుకేడుప్పు? టీ అడిగాననా? శ్రీధర్ని, నిన్ను డిస్టర్బ్ చేశాననా?"

విషసమానమైన ఆ మాటలకి తట్టుకోలేకపోయింది నందా.

ఛ ఎంత నీచ లోకం  చదువుకున్న ఈయనకి, చదువుకోని ఆ బట్లర్, పనిమనిషికి బేధం ఏమిటి?

"మాట్లాడ్డం చేతకాదా?  అన్నేసి గంటలు శ్రీధర్‌తో కబుర్లు చెప్తావే?" ఆవేశం పట్టలేకపోతున్నాడు మహేష్.

"మహేష్  " విభ్రాంతితో అంతకంటే ఏం మాట్లాడలేకపోయింది. ఏడుపు వుప్పెనలా వచ్చింది. దోసిట్లో మొహం వుంచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఛట్ " విసుక్కుంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. లాన్స్‌లోకాని, రూమ్‌లోకాని శ్రీధర్ లేడు.

ఏదో అవసరమయి మరో గంట తర్వాత ఇంకో లాయర్‌కి ఫోనుచేసి అతన్ని కల్సుకోవాలని అనుకుంటున్నట్లుగా చెప్పాడు.

"సారీ మిస్టర్ మహేష్! ఇవాళ నా భార్య పుట్టినరోజు. ఆవిడతో స్పెండ్ చెయ్యకపోతే చాలా కోపం వస్తుంది. రేపు తప్పక మీట్ ఔదాం ఓ.కె " అవతల లాయర్ స్వరం నిర్మొహమాటంగా విన్పించింది.

"ఓ.కె సారీ టు డిస్టర్బ్ యు " ఒళ్ళు మండిపోతుంటే రిసీవర్ పెట్టేశాడు మహేష్.

భార్య పుట్టినరోజయినంత మాత్రాన అవతల లాయర్ ముఖ్యమైన పనిని కూడా లెక్క పెట్టకుండా భార్యని సంతోషపెట్టటం ముఖ్యం అన్నమాట!

ఆ రాత్రి అతని ఫ్రెండ్ ఇంట్లో డిన్నర్ వుంది. ఏడుస్తున్న నందాని ఏమాత్రం పట్టించుకోలేదు, సాయంత్రం సంఘటన మూలాన.

ఎనిమిది గంటలకల్లా తయారయి బయలుదేరాడు. డిన్నర్‌కి శ్రీధర్ కూడా రావాలి. మహేష్ వెళ్ళేసరికి చాలామంది వచ్చారు.

హోస్ట్ జయరాం నవ్వుతూ ఆహ్వానించాడు. ఎవర్తోనో మాట్లాడ్తూ కన్పించాడు శ్రీధర్. అతన్ని చూడనట్లుగానే దాటి వెళ్ళిపోడానికి ప్రయత్నించాడు మహేష్.

"హలో లాయర్ " అన్న శ్రీధర్ గ్రీటింగ్‌ని రిసీవ్ చేసుకోక తప్పలేదు. అతని పక్కనున్న ఖాళీ కుర్చీలో కూర్చోక తప్పలేదు.

అయిదారు నిమిషాలు పొడిగా గడిచాయి శ్రీధర్ పక్కనున్న తను మహేష్‌కి పెద్దగా పరిచయంలేదు. దాదాపు పది నిమిషాలు గడుస్తుండగా లేస్తానికి ఉద్యుక్తుడౌతూ—

"నా భార్యకి ఇవాళ ఉదయమే ఫీవర్ నార్మల్‌కి ఫాల్ అయింది ఏం తోచడం లేదు ఒక్కర్తిని వున్నానని గొడవ పెడ్తోంది. జయరాంకి చెప్పి వెళ్దామని వచ్చాను "

"అలాగా మీ భార్య చాలా అదృష్టవంతురాలై వుండాలి. ఎందుకంటే ఇంత జాగ్రత్తగా చూసుకునే భర్త దొరికినందుకు "

శ్రీధర్ మాటలెందుకో అసందర్భంగానే కాకుండా, అర్థరహితంగా అన్పించి ఆశ్చర్యంగా చూశాడు అవతలి వ్యక్తి.

"ఎవరి భార్యమీద ఎవరికి శ్రద్ధ వుండదు?" నవ్వుతూ అడిగాడు.

"కొంతమందికి వుండదులెండి. మూర్ఖులు వాళ్ళ పేరుప్రఖ్యాతుల గొడవ తప్ప భార్యేలా ఏడుస్తున్నా వాళ్ళు ట్రిమ్‌గా తయారయి పార్టీలకి, డిన్నర్లకి వెళ్తారు."

చెంపమీద ఛెళ్ళున కమ్చీలతో కొట్టినట్లయింది మహేష్‌కి. ఆ మాటలు ప్రత్యేకంగా తన్ని వుద్దేశించి అన్నవని గ్రహించిన అతని మొహం ఎఱ్ఱబారింది అవమానంతో. ఎంత ధైర్యం శ్రీధర్‌కి?

అవతలి వ్యక్తికి శ్రీధర్ మాటలీసారి



రాజబాబూ, రోజారమణే కాదు, పైన కన్పిం చే చిత్రంలో వారు నటించే పాత్రలూ కొత్త కావు మీకు. జ్యోతిలో మీరు చదివిన ప్రేమాయణ ఆధారంగా అదే పేరుతో నిర్మించబడే చిత్ర లోనిదీ దృశ్యం. ముప్పలనేని శేషగిరిరావు నిర్మిం చిత్ర మిది.

ఆశ్చర్యాన్ని కాక విసుగుని కల్గించాయి.

ఇదెక్కడి మనిషి? అర్థం లేకుండా అసందర్భంగా వాగుతున్నాడు.

మరో నిమిషం తర్వాత వెళ్ళిపోతా నంటూ లేచాడు.

అతగాడు కనుమరుగయి అవగానే ఒళ్ళు మండిపోతున్న మహేష్ శ్రీధర్ వైపు తిరిగి "శ్రీధర్' ఎంత ధైర్యం నీకు."

"దేనికి?" ఎంతో కూల్‌గా, తొణ క్కుండా అడుగుతున్న స్నేహితుణ్ణి చంపేశాలా చూశాడు.

"దేనికా' అతని దగ్గరలా కామెంట్ చెయ్యడం నన్ను అవమానించడ మేగా?"

"అవమానించినా నీకు బుద్ధిరాదు మహీ! ఇంత డబ్బు, తెలివి, పేరు ప్రఖ్యాతులుండి నల్గురిలో పెద్దమనిషినని పించుకుంటున్న నువ్వు ఇంట్లో భార్యని సంతోషపెట్టలేకపోతున్నావు. నువ్వూ ఒక మనిషివేనా?"

"శ్రీధర్. "

"ష్ మెల్లిగా నల్గురు వింటే నవ్వుకుంటారు. ఏడుస్తున్న భార్యని ఇంట్లో వదిలేసి డిన్నర్‌కెలా రాగల్గావు?" శ్రీధర్ కళ్ళు కత్తి చివర్లలాగ మెరుస్తు న్నాయి.

"ఆవిడ ఏడుస్తోందని నీకు ఎలా తెల్సు?" ఘాటుగా వచ్చాయి మాటలు.

"నిన్న సాయంత్రం నువ్వన్న వెధవ మాటలు నేను విన్నాను. వినగానే వచ్చి నీ రెండు చెంపలు పగలకొట్టాం అను కున్నాను. కాని ఆ మాటలు విన్నాక నందాదేవి మొహం చూడలేక గిరుక్కున వెనుతిరిగి వచ్చేశాను. నీ మాటలు విన్నాక అభిమానం గల ఏ ఆడపిల్లా ఏడ్వ కుండా వుండలేదు. నిజానికి నేను కావాలని ప్రతి రోజూ వస్తున్నాను. నీలో ఈర్ష్య రేకెత్తించాలని మేమిద్దరం అలా ప్రతి రోజూ నీ కళ్ళెదుట జంటగా నవ్వు కుంటూ కబుర్లు చెప్పుకుంటుంటే, ఇద్దరం కల్సి తిరుగుతుంటే నీలో ఎప్పటికైనా,

కొద్దిగానైనా చలనం వస్తుందని ఆశించి వస్తున్నాను. అందుకే నీ ముందు ఆవిడ అందాన్ని మెచ్చుకున్నాను. ఆవిడ నీ దగ్గిర లేకపోతే ఎలా ఫీలౌతావో, దాని వల్ల ఆవిడ విలువ తెల్సుకుంటావని నువ్వొచ్చే సమయానికే వస్తున్నాను. నందా లేకపోతే వుండలేకపోయావు కాబట్టే ఆవిణ్ణలా కసిరావ్. ఔనా? చూడు మహీ! నేను నీ స్నేహితుణ్ణి. ఆ ధైర్యం తోనే నువ్వు నందాదేవిగార్ని నా దగ్గిరకి మోడల్‌గా ఏ సందేహం లేకుండా పంప గల్గావు. పంపుతావు అంతటి సహృదయం గల స్నేహపాత్రుడివి నువ్విలా తప్పటడుగు వేస్తుంటే చూడలేను నా కోసమైనా ఆమెను సంతోషపెట్టు. భర్తగా నీ ధర్మాలు నిర్వర్తించడం నీ డ్యూటీ. నీ చుట్టూ, నీ మీద ఆధారపడి వున్నవాళ్ళని సంతోషపెట్టటం ఒక ఉత్తముడి ధర్మం ఆవిడకేం లేదని ఆవిణ్ణి ఎవాయిడ్ చేస్తున్నావ్? అందమా? చదువా? తెలివా? ఇందులో ఏది కాదు. నీలో జడత్వం మూలాన. మరీ కెరియర్‌ని ప్రేమించడంవల్లా? నందాదేవి నవ్వుతూ సంపూర్ణంగా, సంతోషంగా ఎప్పుడు కన్పిస్తారో అప్పటివరకు నేను పెళ్ళి కోను. నా పెళ్ళికోసం అమ్మ కళ్ళు కాయలు కాచేలా చూస్తోందని నీకు తెల్సు. నిజంగా నేను నీ స్నేహితుణ్ణయితే రేపు సాయంకాలం నందాదేవిగారు నాకు సంతోషంతో స్వాగతం నీతో కల్సి ఇవ్వడం నేను చూడాలి " అతని మాటలు పూర్తి అయి అవగానే ఎవరో శ్రీధర్ని పిల్చారు. అతను లేచి వెళ్ళిపోయాడు.

మహేష్ మరో అయిదు నిమిషాల వరకు తేరుకోలేకపోయాడు.

## 4

రాత్రి ఇంటికి చేరుకునేసరికి పద యింది. ఎక్కడా అలికిడి లేదు. డ్రెస్ మార్చుకుని బెడ్‌రూంలోకెళ్ళాడు మహేష్

కిటికీలోంచి బయటకి చూస్తున్న నందా అలికిడికి. వెనుతిరిగింది. తనకి కొద్ది దూరంలో నిలబడివున్న భర్తని చూసి మొదట తెల్లబోయి, తర్వాత కళ్లు వాల్చేసుకుని అతన్ని తప్పించుకొని వెళ్ళ బోయింది. కాని మరో క్షణంలో నందా అతని చేతుల్లో వుంది.

బిత్తరపోతూ చూసింది. మొదటి సారిగా నందాని మరో దృష్టితో ప్రత్యేకంగా చూస్తున్న మహేష్ హృదయం ఆమెపట్ల అనురాగానికి పునాదిగా ఆకర్షిత మవసాగింది

"నందా!" అతనంత మృదువుగా పిలుస్తుంటే కలో, నిజమో అర్థం కాలేదు ఆమె మాట్లాడకుండా చూస్తుంటే నా మీద కోపం వచ్చిందా నందా?" అడి గాడు మహేష్ ఈ హఠాత్ మార్పే మిటో అర్థం అవడంలేదు ఆమెకి

కళ్ళు వాల్చుకుని—"లేదు. చదువు కున్న మీకు, చదువుకోని బట్లర్ పని మనిషికి భేదం ఏమిటో నాకర్థంకాక బాధ పడ్తున్నాను "

"అంటే " తను విన్నది చెప్పి రోషం, కోపం తొణికిసలాడ్తున్న కళ్ళతో మహేష్‌ని చూస్తూ—

"నేనేం నేరం చేశానని వాళ్ళ

దృష్టిలో నేనలా జారిపోవాలి? ఏం పాపం చేశానని మీకిలా నేను దూరంగా బతకాలి? నాలో ఏం తక్కువైందని మీరలా నన్ను దూరంగా వుంచి నన్ను వేధించాలి మహేష్? మీకంత ఇష్టం లేకపోతే చెప్పండి, నేను నేను నా దారేదో చూసుకుంటాను కాని ఇలా బ్రతకలేను మీకు కేసులు ఫైల్స్, ఫ్రెండ్స్, క్లైంట్స్, పేరుప్రఖ్యాతులు వున్నాయి. కాని నాకున్నది కేవలం మీరొక్కరే. మిమ్మల్నే సర్వస్వంగా ఎంచి ఈ రోజువరకు మీరు మారతారేమోనని వేచివున్నాను మహేష్. నాలో సహనం నశించింది ఇవాళ ఇంట్లో బట్లర్, రేపు నల్గురు అనుకుంటారు. రెండు రోజులు పోతే మీరే ఇంతకంటె నీచంగా మాట్లాడచ్చు. ఇవన్ని సహించడానికి నేను బతకాల్సిన అవసరం లేదు"

"నందా " కంగారుగా పిల్చాడు మహేష్.

"అంత మాటనకు నందా. నన్ను క్షమించు. నిజంగా సువ్వలా నేనొచ్చేసరికి శ్రీధర్‌తో కబుర్లు చెప్తూ నన్ను పట్టించుకోకపోతే నేను యెంత లోన్లీగా ఫీలయ్యానో తెల్సా? శ్రీధర్ మంచి పని చేశాడు నందా మీ రిద్దరిలా కూర్చున్నా, జంటగా యెక్కడికైనా వెళ్తున్నా నాలో ఏదో అస్పష్టమైన కోరికలు, బాధ రేగేవి. ఇంకో రెండురోజు లాగుతే నేనే శ్రీధర్ని తరిమేసి నీతో కబుర్లు చెప్పి బయటికి తీసుకెళ్ళేవాడ్ని, కాని శ్రీధర్‌కి నీ బాధ చూసి నామీద కోపంవచ్చి చాలా తిట్టాడు. నందా. మరోలా అర్థంచేసుకోక నాలో ఈ మార్పు నిజం ఐ బెగ్ యువర్ పార్డన్ నందా ప్లీజ్ పార్డన్‌మి "



ఛీ-ఛీ నీ కెందుకమ్మా యీ శ్రమా! ఇదే పని చేసేందుకు మా ఆఫీసులో చాలా మందున్నారు!!!

పసిపాపలా తన్ని నమ్మించడానికి కంగారు పడ్తున్న మహేష్‌ని చూడగానే అప్పటి వరకు ఆమెలో గూడు కట్టుకునున్న ఆవేదన, బాధ ఆవిరై పోయాయి.

"మహేష్ నిజంగానా ?" సంతోషంగా అడిగింది.

"నిజం. నందా జరిగిపోయినదానికి, నిన్ను బాధపెట్టినందుకు థౌసెండ్ ఎపాలజీస్ నందా ఐ బెగ్ యువర్ పార్డన్" ఆమె చుట్టు చేతులేసి గుండెలకి హత్తుకుంటూన్న అతని స్వరం ఎంతో సిన్సియర్‌గా వుంది.

"ఇప్పటికైనా నా జీవనజ్యోతి కొత్త వెలుగుల్ని చిందించడానికి మొదలుపెట్టినందుకు-దానికి కారణభూతమైన శ్రీధర్‌కి నా కృతజ్ఞతలు."

"రేపు సాయంత్రం అతనొస్తాడు నందా అప్పుడు జంటగా కృతజ్ఞతలు చెప్దాం సరేనా?" మునివేళ్ళతో ఆమె గడ్డాన్ని ఎత్తి కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు మహేష్.

"తప్పకుండా మహేష్ " తృప్తిగా అంటూ అతని చేతుల్లో ఇమిడిపోయింది.

★